క్లుప్తంగా

యూత్ ఫెస్టివల్ విజయవంతం చేయండి



బ్రోచర్లు విడుదల చేస్తున్న దృశ్యం

ప్రశాంతి నిలయం: సంస్కృతీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 24 వరకు నిర్వహించే యూత్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సెంథిల్ కుమార్ కోరారు.యూత్ ఫెస్టివల్ బ్రోచర్లను శనివారం కళాశాల ప్రాంగణంలో విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెస్టివల్‌లో నిర్వహించే పలు ఈవెంట్లలో గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ రూపంలో రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. కళాశాల అకడమిక్ డీన్ డాక్టర్ బాలకోటేశ్వరి పాల్గొన్నారు.

ఇందుకూరి నారాయణరెడ్డికి సన్మానం



నారాయణరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన ఇందుకూరు నారాయణరెడ్డిని శనివారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రామక్రిష్ణ, చంద్రాయుడు, కిరణ్ మోహన్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, లివేష్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు ఎంపీడీఓగా అశోక్‌కుమార్‌రెడ్డి



అమడగూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా అశోక్‌కుమార్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న మునెప్ప కర్నూలుకు బదిలీపై వెళ్లారు. పుట్టపర్తిలో ఈఓఆర్డీగా పనిచేస్తున్న అశోక్‌కుమార్‌రెడ్డికి ఎఫ్ఏసీగా బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



శివమ్మకు ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

బత్తలపల్లి: ఈదుల ముష్టూరుకు చెందిన హర్షవర్ధన్ ఈ నెల 7న బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం గ్రామంలోని మృతుడి తల్లి శివమ్మకు సర్పంచు చెడిపోతుల గోపాల్, నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి, రైతు విభాగం మండలాధ్యక్షులు ప్రభాకరరెడ్డి, డీలర్ ఓబిరెడ్డి, సుధాకరరెడ్డి, ముసలప్ప, లింగా, ఈశ్వరయ్య, దేవా తదితరులు రూ.15 వేలు నగదు, 50 కేజీల బియ్యం ప్యాకెట్‌ను అందజేశారు. ప్రభుత్వం నుంచి సాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రేపు 'వలంటీర్లకు వందనం'

గాండ్లపెంట: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామానాయక్ శనివారం తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రమణమ్మ

తనకల్లు: మండలాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు వైస్ ఎంపీపీ సానే రమణమ్మ, ఎంపీడీఓ పూల నరసింహులు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బ్లాక్ పంచాయితీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (బీపీడీపీ)పై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. 2024 ఏడాదిలో ఆయా గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను గుర్తించాలని తెలిపారు. అనంతరం 2023-24లో ఎఫ్ఎఫ్‌సీ, పీఎఫ్ఎంఎస్ పనులపై సమీక్ష చేశారు. ఈఓఆర్డీ ఆనందయ్య, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్



సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన గొట్లూరు వాసులు

- సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం రూరల్: వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం గొట్లూరు గ్రామంలో రూ.2.60 కోట్లతో ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాలుగేళ్లుగా బాగా వర్షాలు కురవడంతో వ్యవసాయం బాగా విస్తరించిందన్నారు. దీంతో విద్యుత్ వాడకం పెరిగిందన్నారు. ఆర్‌డీఎస్ఎస్ స్కీం ద్వారా త్వరలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రూ.1200 కోట్లతో ఫీడర్ల ఏర్పాటు కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి రూ.150 కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ స్కీం ద్వారా పాత ట్రాన్స్‌ఫార్మర్ల స్థానం కొత్త వాటితో పాటు కొత్త విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆలోచన మేరకు ప్రతి గ్రామానికి 24 గంటల పాటు త్రీఫేస్ కరెంటు సరఫరా చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో కొత్తగా కేశవనగర్, చిన్నూరు, ముష్టూరు, మాల్యవంతం, గుంజేపల్లి, కొడవండ్లపల్లి, మర్తాడు, పిన్నదరి, చిల్లాకొండాయపల్లి, కొండగట్టుపల్లి, మంగళమడక, బీడుమర్రి, నల్లచెర్లోపల్లి, కొడవండ్లపల్లి, చిన్నకోట్లలో త్వరలో నూతనంగా విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఏ ఒక్కరూ రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తన హయాంలోనే ధర్మవరం నియోజకవర్గంలో లో ఓల్టేజీ పరిష్కారం కోసం పలు విద్యుత్ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. మంచి చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. డీఈలు నాగేంద్ర, శ్రీకాంత్‌రెడ్డి, ఏఈలు జానకి రామయ్య, నజీరుద్దీన్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ పిట్టా నరసమ్మ, ఎంపీపీ గిరక రమాదేవి, ఎంపీడీఓ మమతాదేవి, నాయకులు గొట్లూరు మారుతి, కేశవరెడ్డి, పెద్దిరెడ్డి, నాగలూరు మంజునాథరెడ్డి, మల్కాపురం శంకర్‌రెడ్డి, బాలమోహన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సంజీవరెడ్డి, గొట్లూరు సంగాలప్ప, పిట్టా నరసింహులు, బాంబే పోతులయ్య, వెంకటేషులు, శ్రీనివాసులు, చలపతి, సర్పంచ్ నాగానందరెడ్డి, పోతుకుంట రాజు, ఆనంద్‌రెడ్డి, వెంకటరెడ్డి, పోతులనాగేపల్లి వెంకట్రామిరెడ్డి, నర్సిరెడ్డి, శివారెడ్డి, ఏపీఓ అనీల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

ధర్మవరం: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గిరిక సంగాలప్ప, గొట్లూరు మారుతీ ఆధ్వర్యంలో గొట్లూరు నుంచి మాజీ విద్యార్థి సంఘం నేత పవన్‌తో పాటు 50కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పవన్, రాజు, వెంకటేశ్, అనిల్, శివతో పాటు 50 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారన్నారు. గత ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలన్నారు. విద్య, వైద్యం పూర్తిగా ఉచితంగా అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్న జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయులు, పామాల శ్రీన, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు అందరూ సిద్ధం

- కదిరి నుంచి తరలివెళ్లనున్న 20 వేల మంది కార్యకర్తలు
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఫుల్ జోష్
- డీలా పడ్డ టీడీపీ కార్యకర్తలు



వైఎస్సార్‌సీపీ కదిరి సమన్వయకర్త మక్బూల్‌ను గజమాలతో సత్కరిస్తున్న ఆ పార్టీ శ్రేణులు

కదిరి: కదిరి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆదివారం రాప్తాడులో జరగనున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'సిద్ధం' సభకు కదిరి నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలనున్నాయి. ఇందుకోసం కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్.మక్బూల్ అహ్మద్ 225 బస్సులు, 110 కార్లతో పాటు భోజన వసతి ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లాలనే ఉత్సాహం ఆ పార్టీ శ్రేణుల్లో బాగా కనబడుతోంది. వీరి ఆనందాన్ని చూస్తుంటే రాయలసీమలో వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాలూ వైఎస్సార్‌సీపీనే కైవసం చేసుకున్నా ఆశ్చర్యపోనక్కర లేదని టీడీపీ నాయకులే కొందరు బహిరంగంగా చెబుతున్నారు. తమ పార్టీ అధినేత ఇంకెప్పుడు అభ్యర్థులను ప్రకటిస్తాడని వారు చంద్రబాబుపై మండిపడుతున్నారు. రూ.30 కోట్లకు పైగా డిపాజిట్ చేస్తేగానీ ఈసారి టీడీపీ టికెట్ దక్కే పరిస్థితి లేదని ఆ పార్టీ నాయకులే ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.

ప్రతి మండలంలో సమావేశాలు

జగన్ 'సిద్ధం' సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీ శ్రేణులకు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్.మక్బూల్ అహ్మద్ ఇప్పటికే ప్రతి మండలంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు పెట్టారు. ఆ సభకు మొత్తం 10 లక్షల మంది హాజరవుతారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎవరికి ఎలాంటి సహాయ, సహకారం కావాలన్నా తనను నేరుగా సంప్రదించవచ్చని ఆయన పార్టీ కార్యకర్తలకు భరోసా నిచ్చారు. కదిరి నియోజకవర్గం నుండి సిద్ధం సభకు 20 వేలమందితో తరలిపోతున్నామని మక్బూల్ మీడియాతో అన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని పేర్కొన్నారు.

పచ్చ సభలన్నీ ఫ్లాప్

టీడీపీ నేతలు చేపడుతున్న ప్రతి సభ ఫ్లాప్ అవుతోందని, తమ సభలకు జనాన్ని తరలించడం చాలా కష్టమని కదిరి నియోజకవర్గానికి చెందిన ఒక టీడీపీ నాయకుడు అన్నారు. నాలుగు రోజుల క్రితం కదిరిలో భువనేశ్వరి పర్యటన కానీ..గతంలో లోకేష్ పాదయాత్ర గానీ..ఆ తర్వాత చంద్రబాబు పర్యటన గానీ వాటన్నింటికీ తాము ఊహించినంత జనం రాలేదని వారు ఒప్పుకుంటున్నారు. జగన్ పేరు వినబడగానే వైఎస్సార్‌సీపీ కార్యకర్తల్లోనే కాకుండా జనం నుంచి ఎక్కడలేని ఊపు వస్తోందని వారు అంటున్నారు.

సిద్ధం సభకు తరలిరండి

ముదిగుబ్బ: రాప్తాడు వద్ద ఆదివారం తలపెట్టిన సిద్ధం సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులను కోరారు. ఈమేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

సంక్షేమం కావాలంటే జగనన్నే రావాలి



విలేజ్ హెల్త్‌క్లినిక్ భవన శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



పురస్కారాలు అందుకున్న వలంటీర్లను సత్కరించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. మేకలచెరువులో శనివారం వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ (భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం), సచివాలయ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో పంచాయతీ కేంద్రాల్లో రూ.కోట్లు వెచ్చించి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, బల్క్ మిల్క్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలను జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజా అవసరాలను వారి గ్రామంలోనే తీర్చే ప్రక్రియ చేపట్టలేదని అన్నారు. అనంతరం కార్యాలయాల కోసం విలువైన భూమిని విరాళంగా ఇచ్చిన స్థల దాత ఎం.రామును దుశ్శాలువతో సత్కరించారు. ఎంపీపీ ఈటిరాము, స్థానిక సర్పంచ్ బండ్రేవు సరిత, హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, ఈఓఆర్డీ మనోహర్, డాక్టర్ ఆసియా, గ్రామ కన్వీనర్ రమణారెడ్డి, డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి, నాయకులు ప్రకాష్, రాజారెడ్డి, పురుషోత్తం రెడ్డి, సిద్దారెడ్డి, కేశవ పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని శనివారం ఎంపీపీ ఈటెరాము అధ్యక్షతన నిర్వహించిన 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో వలంటీర్లు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం పురస్కారాలు సాధించిన వలంటీర్లను దుశ్శాలువ, మెడల్స్‌తో సత్కరించారు. సర్పంచ్ ఆంజినమ్మ, ఈఓఆర్డీ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ లోకామల్లికార్జున్‌రెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, నాయకులు నారాయణస్వామి, గోవిందునాయక్, శ్రీరాములు, కలాం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

తిరుమల దేవర ఆలయంలో పూజలు



అలంకరణలో వేంకటేశ్వర స్వామి

రామగిరి: మండలంలోని గంగంపల్లి సమీపంలో ఉన్న తిరుమల దేవర ఆలయంలో శనివారం వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ అర్చకుడు గౌరీశంకర్ తెలిపారు. ఉదయాన్నే స్వామిని వివిధ ప్రత్యేక రంగుల పూలతో అలంకరించారు. ఉమ్మడి జిల్లా వాసులే కాక, కర్ణాటక నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ప్రతి శనివారం వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అర్చకుడు పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి జనసేన నేత



మంజునాథ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: సున్నపుగుట్టతండాకు చెందిన జనసేన నేత మంజునాథ్ శనివారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ తన నివాసంలో ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు మంజునాథ్ తెలిపారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు అల్లాబకష్, నాయకులు రమణ, ఫిరోజ్ పాల్గొన్నారు.

కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు

తనకల్లు: ఎన్నికల్లో పార్టీ విజయానికి కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని వైఎస్సార్ సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఎస్ మక్బూల్ అహమ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందన్నారు. ఇప్పడు బడుగు, బలహీన వర్గాలకు అందుతున్న సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకోవాలన్నారు. యువకులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. యువకులు రాజు, ఆనంద్, గంగాధర్, ప్రవీణ్, హర్షా, కరుణాకర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను శనివారం కదిరి ఎంపీపీ అమరనాథ్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకులు లింగాల మధుసూదన్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ ఉన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం



మాట్లాడుతున్న క్రియేటర్ కృష్ణ

ధర్మవరం అర్బన్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం సొంతమవుతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకులు క్రియేటర్ కృష్ణ సూచించారు. పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలంటే ఇప్పటి నుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎప్పటి పనిని అప్పుడే పూర్తి చేయాలని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాష్‌రెడ్డి, పద్మ, ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ ఆదిశేషు పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న నోడలాఫీసర్ శివారెడ్డి

పుట్టపర్తి అర్బన్: పట్టణంలోని ఎనుములపల్లి 1, 2 సచివాలయాలను శనివారం గ్రామ/వార్డు సచివాలయ నోడలాఫీసర్ శివారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యూనిఫారం ధరించాలని, సంక్షేమ బోర్డులు ప్రదర్శించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేయాలన్నారు. సిబ్బంది ఖచ్చితంగా మూమెంట్ రిజిష్టర్లు నిర్వహించాలన్నారు. కుల గణన సర్వే 91 శాతం పూర్తయిందని, 95 శాతం చేయాలన్నారు. ఎవైనా అనుమానాలు ఉంటే మండల, డివిజన్ స్థాయి అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. అటెండెన్స్, స్టాక్, సర్వీస్, చలానా ఉచిత సేవల రికార్డులను తనిఖీ చేశారు.

21న సీతారాముల కల్యాణం

కదిరిటౌన్: సేవాభారతి ఆధ్వర్యంలో ఈనెల 21న బాలుర కళాశాల మైదానంలో అయోధ్య సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు సేవాభారతి కదిరి అధ్యక్షుడు చెన్నరాయ శెట్టి శనివారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాగంటి కోటేశ్వర రావు, టీటీడీ చైర్మన్, ఈఓ, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ట్రస్టీ రత్నాకర్ హాజరవుతారన్నారు.

వృత్తి విద్యపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న డిజిటల్ అసిస్టెంట్ గురుస్వామి

ఎన్‌పీకుంట: వృత్తివిద్యపై అవగాహన కలిగి ఉండాలని వృత్తివిద్యా శిక్షకురాలు అలియా అంజుమ్ విద్యార్థినులకు సూచించారు. స్థానిక కేజీబీవీ విద్యార్థినులకు లెర్నెడ్ స్కిల్ ఫర్ లైఫ్ వారి ఆధ్వర్యంలో శనివారం ఎన్.పీ.కుంట-1 సచివాలయంలో నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్ గురుస్వామి విద్యార్థినులకు కంప్యూటర్ స్కిల్స్, ప్రోగ్రామ్స్‌పై వివరించారు. ఆధార్ అప్డేటింగ్, క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్ల నమోదుపై అవగాహన కల్పించారు. మహిళా పోలీస్ లలితకుమారి విద్యార్థినులకు బ్యాడ్, గుడ్‌టచ్ పై, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై తెలియజేశారు. ఒకేషనల్ కోఆర్డినేటర్లు రమేష్, దుర్గాప్రసాద్, నాగరాజు, బి.వి.ఎం.రావ్, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ పావని పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

బత్తలపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గంలోని మండల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

బత్తలపల్లి మండల కమిటీ

అధ్యక్షుడిగా మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బండి వీరనారప్ప, జి.ప్రతాప్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా డి.అరవిందరెడ్డి, ప్రసాద్, గుజ్జల ముసలయ్య, సెక్రటరీలుగా ఎస్.పోతలయ్య, ఎం.పెద్ద రమణ, బి.పెద్దయ్య, జి.ఆదినారాయణ, జి.లక్ష్మీరెడ్డి, శ్రీకాంత్, ట్రెజరర్ డి.ప్రసాద్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 15 మందిని నియమించారు.

ధర్మవరం క్లస్టర్-1 కమిటీ

అధ్యక్షుడిగా నీలూరి ప్రకాష్, ఉపాధ్యక్షులుగా కె.జమీర్, జింకా రెడ్డెప్ప, జనరల్ సెక్రటరీలుగా బుగ్గా నాగభూషణ, జె.సురేష్, డి.ఖాదర్‌వలి సాహేబ్, సెక్రటరీలుగా జి.ఈశ్వరయ్య, జె.కంబగిరి, ఏ.హరిప్రసాద్, కె.భాస్కర్‌రెడ్డి, ఎస్.ఖాజా హుసేన్, వైశ్య ప్రసాద్, ట్రెజరర్‌గా పిఎం.షాదిక్ బాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మరో 15 మందిని నియమించారు.

ధర్మవరం క్లస్టర్-2 మండల కమిటీ

అధ్యక్షుడిగా బాలిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాసులు, టి.రమేష్, జనరల్ సెక్రటరీలుగా పోతిరెడ్డి, తిరుమల, యం.మల్లిఖార్జున, కార్యదర్శులుగా భాస్కర్‌రెడ్డి, సి.శ్రీనివాసులు, బి.కమలాకర్, ఎస్.మంజునాథ, శంకరనారాయణస్వామి, శివ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మరో 12 మందిని నియమించారు.

ధర్మవరం మండల కమిటీ

అధ్యక్షుడిగా ఎస్.రామయ్య, ఉపాధ్యక్షులుగా జి.సంగాలప్ప, ఆర్.శివారెడ్డి, జనరల్ సెక్రటరీగా బి.ప్రవీణ్, కె.ప్రభాకర్, ఎం.చిన్నక్రిష్టా, సెక్రటరీలుగా రామాంజి, వి.ప్రతాప్, ఆదెప్ప, యం.నారాయణస్వామి, బి.కొండప్ప, రాఘవరాజు, ట్రెజరర్‌గా బి.సుదర్శన్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 15 మందిని నియమించారు.

ముదిగుబ్బ మండల కమిటీ

అధ్యక్షులుగా సీవీ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా నరేష్‌యాదవ్, పరమేష్ నాయక్, జనరల్ సెక్రటరీగా ప్రతాప్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, మహేష్, సెక్రటరీగా కె.రామాంజి, నారాయణస్వామి, శ్రీనాథ్, ప్రతాప్, రవి యాదవ్, సలీమ్, ట్రెజరర్‌గా కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మరో 15 మందిని నియమించారు.

తాడిమర్రి మండల కమిటీ

అధ్యక్షులుగా ఏ.రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా యం.ఆదినారాయణ, యం.మల్లిఖార్జుననాయుడు, జనరల్ సెక్రటరీలుగా కె.అశ్వర్థరెడ్డి, యం.శివారెడ్డి, కె.నరసింహులు, సెక్రటరీలుగా ఎస్.హరినాథ్, వై.వెంకటరెడ్డి, యం.శంకరరెడ్డి, ఎస్.సదానంద, వైసీ.అరవిందనాథరెడ్డి, పి.సంజీవప్ప, ట్రెజరర్‌గా యం.ప్రభాకరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మరో 15 మందిని నియమించారు.

కొత్తచెరువు మండల కమిటీ

పుట్టపర్తి టౌన్: వైఎస్సార్‌సీపీ కొత్తచెరువు మండల కమిటీ అధ్యక్షుడిగా టి.జగన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అజీజ్ , జి.వి శివారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎం. మహేష్‌రెడ్డి, వి. వెంకటేష్, లింగమయ్య, సెక్రటరీలుగా లక్ష్మీనారాయణరెడ్డి, పి. విష్ణువర్ధన్, మల్లిఖార్జున, బి. రామసుబ్బారెడ్డి, బి. సుధాకర్, ట్రెజరర్‌గా పి. వెంకటశివారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా 18 మందిని నియమించారు.

కనగానపల్లి/రామగిరి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గంలో మండల కమిటీల నియామకాన్ని చేపట్టారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కనగానపల్లి వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడుగా టీ.అమరనాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా బీసీ ముత్యాలు, ఎం.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఎం.నారాయణ, శ్రీనివాసులు, నాగరాజు, కార్యదర్శులుగా నాగభూషణ, రామ్మోహన్ రెడ్డి, నరసింహులు, రామచంద్ర, రామ్మోహన్, ట్రెజరర్‌గా రమేష్‌లతో మరో 15 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. చెన్నేకొత్తపల్లి వైఎస్సార్ సీపీ మండల కమిటీ అధ్యక్షుడిగా జీ.నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పీ.జలప్ప, ప్రకాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బొగ్గ ప్రసాద్, శ్రీరాములు, కుళ్లాయప్ప, కార్యదర్శులుగా ఎం.భాస్కర్, లింగమయ్య, శివయ్య, ఎం.హరికుమార్‌రెడ్డి, పి.ఆదినారాయణ రెడ్డి, ట్రెజరర్‌గా బి.అంజీతో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. అలాగే రామగిరి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడిగా కర్రా హనుమంతరెడ్డి, వైస్ ప్రెసిడెంట్లుగా కెజి.నాగరాజు, జి.రాజేంద్ర, జనరల్ సెక్రటరీలుగా బిసి.వెంకటేష్, బి.చిరంజీవి, వై.ఆదినారాయణ, సెక్రటరీలుగా బి.అనిల్‌కుమార్, ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎ.వెంకటేశులు, కాంతప్ప, చెక్రిరెడ్డి, ట్రెజరర్‌గా ఎం.భాస్కర్‌రెడ్డి, మెంబర్లుగా మరో 15 మందిని నియమించారు.

మహిళా విభాగం నియోజకవర్గ కమిటీ

నల్లమాడ: వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి నియోజకవర్గ మహిళా విభాగ కమిటీ అధ్యక్షురాలిగా కే. కన్యాకుమారి, ఉపాధ్యక్షురాళ్లుగా జి. భారతి, ఎం. ఆదినారాయణమ్మ, పీ. మోదీనమ్మ, ప్రధాన కార్యదర్శులుగా డీ. అనంతలక్ష్మి, కే. సువర్ణమ్మ, ఎం. బయమ్మ, కార్యదర్శులుగా వై.కళావతమ్మ, ఏ.అశ్విని, బీ. శాంతమ్మ, సంయుక్త కార్యదర్శులుగా వై.గంగులమ్మ, ఎం. లక్ష్మినరసమ్మ, డీ. ఝూన్సీబాయి, ఎం. రత్నమ్మ, ఈసీ మెంబర్లుగా మరో 12 మందిని నియమించారు.

ఉచిత విద్యకు దరఖాస్తుల స్వీకరణ

కనగానపల్లి: 2024-25 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈఓ అరుణమ్మ శనివారం తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి ప్రవేశాల్లో 25 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, వికలాంగులు, అనాథ పిల్లలకు రిజర్వేషన్ ప్రకారం సీట్లను కేటాయిస్తారన్నారు. ఈనెల 23వ తేదీ నుంచి మార్చి 14 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'నమస్తే'లో పేర్లు నమోదు చేసుకోండి

కదిరి టౌన్: నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్(నమస్తే) పథకంలో కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నమస్తే పథకంలో పేర్లు నమోదు శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంకులు శుభ్రపరిచే కార్మికులు, ట్యాంక్ డ్రైవర్లు, హెల్పర్ల జీవన భద్రత, మెరుగైన ఉపాధి కల్పన, సామాజిక న్యాయం కోసం కేంద్ర ప్రభుత్వం నమస్తే పథకాన్ని అమలు చేస్తోందన్నారు. నోడల్ అధికారి సివి.రమణ, పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.